సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
మంగళవారం 28 మే 2024
పేజీలు : 8

## కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన... కలెక్టర్ గౌతం, రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/కీసర మేజర్ న్యూస్ (మే 27): కౌంటింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లన్నీ పక్కాగా ఉండాలని ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతం పోట్రూ అధికారులను ఆదేశిం చారు. సోమవారం రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి (ఐపీఎస్) తో కలిసి భోగారం లోని హోలిమేరీ కళాశాలలో కౌంటింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలిం చారు. ఏర్పాట్లపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు జారీ చేశారు. జూన్ 4న జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ కోసం చేపట్టవలసిన భద్రతాఏర్పాట్ల కమిషనర్ తరుణ్ జోషి సూచనలు చేస్తూ...ఓట్ల లెక్కింపు ప్రక్రియ సమయంలో అప్రమత్తంగా ఉండాలని ఏ చిన్న సమస్య రాకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. అక్కడున్న పోలీస్ సిబ్బందికి, సెంట్రల్ బలగాలకు పలు భద్రతా పరమైన సూచనలు చేశారు.కార్యక్రమంలో కలెక్టర్ వెంట.. విజయేందర్ రెడ్డి, డిసిపి పద్మజ తదితరులు ఉన్నారు.

### రాబోయే వర్షాల నేపథ్యంలో

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి




### జిల్లా అధికారులకు కలెక్టర్ శశాంక ఆదేశం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మే 27) : త్వరంలో ప్రారంభం కానున్న వర్షాకాలం నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లాకు చెందిన వివిధ శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ కె.శశాంక ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల విషయంలో ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సోమవారం నాడు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో కలెక్టర్ శశాంక వాతావరణ మార్పులపై (వర్షపాతం) అదనపు కలెక్టర్లు ప్రతీమా సింగ్, భూపాల్ రెడ్డిలతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ సూచనలు చేస్తున్న నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు మరింత అప్రమత్తతతో కూడిన చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రత్యేక అధికారుల నేతృత్వంలో మండల స్థాయి సమావేశాలు నిర్వహించి క్షేత్రస్థాయి పరిస్థితులపై చర్చించాలని, చేపట్టాల్సిన తక్షణ చర్యల విషయమై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. మండల స్థాయి సమావేశం నిర్వహించడానికి ముందు క్షేత్ర స్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి నివాస ప్రాంతంలో పారిశుద్ధ్య పనులు, రక్షిత మంచి నీటి సరఫరా జరిగేలా పర్యవేక్షణ జరపాలని, ఎక్కడైనా పైప్ లైన్ లీకేజీలు ఏర్పడితే వెంటనే సరి చేసుకోవాలని సూచించారు. మిగతా 6లో

### భారత స్వాతంత్ర్య పోరాటంలో

# నెహ్రూ ప్రముఖ పాత్ర

- డీసీసీ చీఫ్ చల్లా నర్సింహ్మారెడ్డి
- నెహ్రూ వర్ధంతి సందర్భంగా గాంధీ భవన్‌లో ప్రత్యేక కార్యక్రమం



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మే 27) : భారత స్వతంత్ర్య పోరాటంలో జవహార్ లాల్ నెహ్రూది ప్రముఖ పాత్ర అని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి అన్నారు. భారత మాజీ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 60వ వర్ధంతి సందర్భంగా గాంధీభవన్‌లో సోమవారం నాడు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నర్సింహా రెడ్డి మాట్లాడుతూ... భారత స్వాతంత్ర్య పోరాటంలో జవహర్‌లాల్ నెహ్రూ ప్రముఖ పాత్ర పోషించారన్నారు. ఈ నేపథ్యంలోనే భారతదేశానికి స్వతంత్ర్యం లభించిన నేపథ్యంలో స్వాతంత్ర్య భారతదేశానికి మొదటి ప్రధానమంత్రి అయ్యాడని తెలిపారు. బ్రిటిష్ పాలన నుండి భారతదేశాన్ని విముక్తి చేయడానికి, నెహ్రూ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడాడిన భారత జాతీయ కాంగ్రెస్ యొక్క ముఖ్య నాయకులలో నెహ్రూ కూడా ఒకరని అన్నారు. స్వతంత్ర్యం సిద్ధించిన తొలినాళ్లల్లో దేశానికి సరైన మార్గదర్శకులుగా నిలిచి భావి తరాలకు బాటలు వేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికారి ప్రతినిధి గౌరీ సతీష్, టీ.కుమార్ రావు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్స్, జనరల్ సెక్రెటరీ అల్లం భాస్కర్ రావు యాదవ్, రాజపుట్, కోటరీ, జనరల్ సెక్రెటరీ వరికుప్పల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

★ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కలెక్టర్ గౌతం పోట్రూ







మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 27): మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ ను పకడ్బందీగా నిర్వహించాలని పార్లమెంట్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను(ఏఆర్వో లు)ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతం పోట్రూ ఆదేశించారు.సోమవారం రోజున విసి మీటింగ్ హాల్లో మేడ్చల్, మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్,కూకట్పల్లి,ఉప్పల్,ఎల్ బి నగర్,సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గాల ఏఆర్వో లతో కౌంటింగ్ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జూన్ 4న నిర్వహించనున్న ఓట్ల లెక్కింపును ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా పగడ్బందీగా నిర్వహించాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద తీసుకోవలసిన చర్యల గురించి ఏఆర్వోలకు కలెక్టర్ సూచనలు చేశారు. జూన్ 4వ తేదీన ఉదయం ఎనిమిది గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం చేయాలన్నారు.కౌంటింగ్ కు కావలసిన టేబుల్స్ పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాల వారీగా.. మేడ్చల్ 28, మల్కాజిగిరి 20,కుత్బుల్లాపూర్ 28, కూకట్ పల్లి 20,ఉప్పల్ 20, ఎల్ బి నగర్ 28,సికింద్రాబాద్ కంటోన్మెంట్ 14, మరియు పోస్టల్ బ్యాలెట్ కు 20 టేబుల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మేడ్చల్, మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్, కూకట్ పల్లి,ఉప్పల్, నియోజకవర్గాలకు కౌంటింగ్ కేంద్రాలు హోలీ మేరీ కాలేజీలో నిర్వహించడం జరుగుతుంది.ఎల్ బి నగర్ నియోజకవర్గానికి గానూ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుంది. సికింద్రాబాద్ కంటోన్మెంట్ సిఎస్ఐ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ టెక్నాలజీ వెస్లీ కాలేజీలో కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందనీ తెలిపారు . అన్ని నియోజకవర్గాల పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ హోలీ మేరీ కాలేజీలో నిర్వహించడం జరుగుతుందనీ తెలిపారు. ఏజెంట్ల సమక్షంలో ఓట్ల లెక్కింపు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా పకడ్బందీగా పోలీసులను ఏర్పాటు చేయాలన్నారు. గుర్తింపు కార్డు ఉన్నవారిని మాత్రమే లోపలికి అనుమతించాలన్నారు. మొబైల్ ఫోన్లు లోపలికి అనుమతించడం జరగదనీ తెలిపారు. కౌంటింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కౌంటింగ్ హాల్లో టేబుల్స్, సీసీ కెమెరాలు, విద్యుత్, ఇంటర్నెట్, ఫ్యాన్స్,భోజనం,త్రాగునీరు, వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. కౌంటింగ్ సిబ్బందికి టి స్నాక్స్ భోజన సదుపాయాలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు అభిషేక్ అగస్త్య, విజయెందర్ రెడ్డి, డి ఆర్ ఓ హరిప్రియ,ఏడు నియోజకవర్గాల ఏఆర్వోలు, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రాజేశ్వర్ రెడ్డి , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని వినతి



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అధికారి కంగా నిర్వహించే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని జూన్ 2వ తేదీన ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించా లని, పట్టణంలోని అమర వీరుల స్థూపం వద్ద నిర్వహించే కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని అమర వీరుల స్తూపం మెట్టు విరిగినందున మరమ్మతు చేయించి, కలర్ వేయించాలని, అమరవీరుల స్తూపం వద్ద ఉన్న విద్యుత్ స్తంభానికి లైట్లు అమర్చాలని, కోరుతూ తెలంగాణ మలిదశ ఉద్యమకారులు అచ్చంపేట మీడియా ఇన్చార్జి మహబూబ్ అలీ మరియు తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కో- కన్వీనర్ కాశన్న యాదవ్ సోమవారం పట్టణ మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించారు.

# విత్తన కొనుగోళ్లపై రైతులకు అవగాహన




**ఐజ మేజర్ న్యూస్ :** విత్తన కొనుగోళ్లు సమయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఐజ మండల పరిధిలోని ఉత్తనూర్ గ్రామ పంచాయతీ దగ్గర గ్రామం లోని రైతులకు ఏ ఈ ఓ వి లోకరాజు అవగాహన కల్పించారు. ముఖ్యంగా లైసెన్స్ ఉన్నా షాపుల్లోనే నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలని విత్తనాలు కొన్న తరువాత తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని అన్నారు ఎవరైనా గ్రామంలో పలుచోట్ల లూజు విత్తనాలు అమ్ముతున్నారని చెప్పిన కొనరాదని అన్నారు ఇలాంటి విషయాలు రైతుల దృష్టికి వస్తే వ్యవసాయ అధికారులకు తెలపాలని సూచించారు ఈ కార్యక్రమంలో రైతులు జయన్న, బజారి, ఏసన్న వీరేష్, శ్రీనుయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# పశు సంపదనను పెంచండి



**వడ్డేపల్లి మేజర్‌న్యూస్:** గ్రామాల్లో పశు సంపద తోడు ఉంటే రైతు కుటుంబాలకు లాభం జరుగుతుందని మండల పశువైద్య అధికారి డాక్టర్ పుష్పలత అన్నారు. సోమవారం మండల పరిధిలోని తనగల గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 23 మంది రైతులు 142పశువుల కు గొంతు వాపు, జబ్బ వాపు నివారణ టీకాలు చేయనైనది. పశు సంపద ను అభివృద్ధి చేసుకోవడానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారి (%ఎశ్రీశీ)జూ%. వరప్రసాద్, ఏల్ ఏస్ ఏ లతీఫ్, %శీం% లు రవికిరణ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోలీసులు వృత్తితో పాటు ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ తీసుకోవాలి

## - హెడ్ కానిస్టేబుల్ ఆనంద్ సాగర్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** పోలీసులు విధి నిర్వహణతో పాటు తమ ఆరోగ్యం పట్ల కూడా పలు జాగ్రత్తలు తీసుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సూచించారు. వనపర్తి పట్టణంలోని 3వ వార్డుకు చెందిన హెడ్ కానిస్టేబుల్ ఆనంద్ కుమార్ గుండె పోటుకు గురై సోమవారం మృతి చెందాడు. ఈ సంఘటనను తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హెడ్ కానిస్టేబుల్ ఆనంద్ సాగర్ నివాసానికి వెళ్లి ఆయన మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పట్టణఅధ్యక్షులు చీర్ల చందర్, సమన్వయకర్త లక్కాకుల సతీష్, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# నిధి ఆప్కే లిక్కట్‌లో బీడీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి ఐఎఫ్టియు



**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** నిధిఆప్కేని కట్‌లో బీడీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు. కోళ్ల వెంకటన్న అన్నారు సోమవారం పిఎఫ్ నిధి ఆప్కే నికట్ చిన్నచింతకుంట మండల కేంద్రంలోని రెడ్డి బీడీ,వస్తాద్ కార్యాలయముల దగ్గర నిర్వహించిన పిఎఫ్ ఎన్ఫోర్స్మెంట్ నారాయణపేట్ అధికారి సుందర్ రావు ఆయనతోపాటు సీనియర్ సోషల్ సెక్యూరిటీ అసిస్టెంట్ నరేష్. సోషల్ సెక్యూరిటీ అసిస్టెంట్ సాయిలు సందర్శించినారు. బీడీకార్మికుల ఫిఎఫ్‌లో ఉన్న సమస్యలన్నిటిని, డెత్ క్లైములు రిటైర్మెంట్ క్లైములు చాలా ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్నాయని పిఎఫ్ ఆఫీసర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. గత రెండు సంవత్సరాలుగా జెయింట్ డిక్లరేషన్ ఇచ్చిన సెంట్రల్ గవర్నమెంట్ తప్పుడు విధానాల వల్ల సరికాక బీడీ కార్మికులు తీవ్రంగా నష్టపోయారని సారు దృష్టికి తీసుకు రావడం జరిగింది. మేనేజ్మెంట్ సక్రమంగా బాధ్యతగా నిర్వహించడం లేదని ఇదివరకు జరిగిన నిధి ఆప్కే నికేట్ కార్యక్రమాలలో ఆరోపించినప్పటికీ పరిష్కారం కాలేదని ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు పి అరుణ్ కుమార్. జే ఎన్ దేవదానం. కోళ్ల వెంకటన్న. చంద్రన్న పిఎఫ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ సుందర్రావు దృష్టికి తీసుకురావడం జరిగింది. మీబీడీ కార్మికుల సమస్యలన్నిటిని వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మేనేజ్మెంట్ పిఎఫ్‌లో ఉన్న తప్పులను సరి చేసి డెత్ మరియు రిటైర్మెంట్ క్లైములు అప్లై చేసిన కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. రిటైర్మెంట్ డెత్ క్రైమ్‌లు జెవన్ డిక్లరేషన్ అన్నిటినీ పరిష్కరిస్తారని పీఎఫ్‌లో తప్పు లేలా సరి చేయాలో పిఎఫ్ చూసే గుమాస్తాలకు సూచన సలహాలు కూడా చేయడం జరిగింది. బీడీ యాజమాన్యం తరపున చిన్న శీను, నరసింహులు, మేనేజర్ ఈశ్వర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు

# భవిష్యత్ అవసరాల కోసమే ప్రావిడెంట్ ఫండ్ : పిఎఫ్ నోడల్ అధికారి రాంమోహన్ రెడ్డి




**పాలమూరు మేజర్ న్యూస్ :** ఎంప్లాయి ప్రావిడెంట్ ఫండ్ అనేది మన భవిష్యత్తు అవసరాల కోసం చాలా ముఖ్యమైన పెట్టుబడి అని,రిటైర్మెంట్ తర్వాత మీ ఆర్థిక అవసరాలకు పీఎఫ్ భరోసాగా నిలుస్తుందని మహబూబ్ నగర్ పీఎఫ్ నోడల్ అధికారి వి.రాంమోహన్ రెడ్డి అన్నారు.జిల్లాలోని పీఎఫ్ ఖాతాదారుల సమస్యలను నివృత్తి చేయడానికి మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమూదాయం లోని డిఆర్డీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 'నిధిఆప్కే నిక్కట్ 2.0' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఖాతాదారుల సమస్యలు క్షేత్ర స్థాయిలో పరిష్కరించడమే మా ప్రధాన ధ్యేయమని,జిల్లాలో ప్రతి నెల నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా పెన్షన్ దారుల చెల్లింపుల సమస్యలు,ఆన్ లైన్ క్లెయిమ్ ఫైల్ చేయడం, ఈకెవైసీ రిలేటెడ్ లింక్స్,సభ్యుల తమ ఖాతాలో నిల్వలు,ఈడిఎల్ఐ ఇన్సూరెన్స్ తదితర సమస్యలు పరిష్కారిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ సోషల్ సెక్యూరిటీ అసిస్టెంట్ శివ కుమార్,వెంకట్,ఈఎస్ఐ నుండి అజయ్ పాల్గొన్నారు.

# బాలుర ఉన్నత పాఠశాల నందు నెట్ బాల్ జట్ల ఎంపిక



**ధన్వాడ మేజర్‌న్యూస్:** రాష్ట్ర నెట్ బాల్ సంఘం అధ్యక్షులు విక్రమ ఆదిత్య రెడ్డి ఆదేశాల అనుసారము మే 31 నుండి జూన్ 1 వరకు రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ లో జరిగే 7 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి పురుషుల మరియు మహిళల నెట్ బాల్ పోటీలలో పాల్గొనే నారాయణపేట జిల్లా జట్లను ఎంపికను స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానం ధన్వాడలో నిర్వహించినట్లు ఈ ఎంపికులకు 50 పురుష 20 మహిళ క్రీడాకారులు పాల్గొన్నారు జిల్లానెట్ బాల్ సంఘం ప్రతినిధులు డా. రామ్మోహన్ గౌడ్, అంజత్ తెలిపారు ఈ ఎంపికలకు ముఖ్యఅతి థిగా జిల్లా క్రీడల మరియు యువజన అధికారి శెట్టి వెంకటేష్ కుంపు మాస్టర్ గౌని శ్రీనివాస్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ పాల్గొనబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు పేరు తేవాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో ధన్వాడ మండల నెట్ బాల్ సంఘం సభ్యులు సుదర్శన్ గౌడ్ ఆనంద్ గౌడ్ పిఈటిలు తిరుమలేష్ బాలరాజు రవికుమార్ పాల్గొన్నారు

# రమాబాయి అంబేద్కర్‌కి ఘన నివాళులర్పించిన అఖిలపక్షం నాయకులు



**ఐజ మేజర్ న్యూస్ :** ఐజ అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర తల్లి రమాబాయి చిత్రపటానికి పూలమాలతో ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వక్తలు అంబేద్కర్ భార్య రమాబాయి గురించి భర్త అంబేద్కర్ కి రాజ్యాంగ రచనలు సమాజంలో సేవల కొరకు అనునిత్యము చేదోడువాదోడుగా అంబేద్కర్‌కి సేవలందించేదని అంబేద్కర్ భార్య లాంటి భార్య పూర్వజన్మ సుకృతం అని వక్తలు కొనియాడారు. సమాజంలో అంటరాని తనం, అసమానతలు కుల వివక్షత అంబేద్కర్ ఎదుర్కొన్నటువంటి అనేకమైన అవమానాల మధ్యలో తను ధైర్యంగా ఉంటూ తను ధైర్యాన్ని నూరు పోసేది, కనుక సమాజంలో ఉన్నటువంటి మహిళలు చదువుల పట్ల సమాజం పట్ల పూర్తి అవగాహనతో ఉండాల్సిన అవసరం ఎంత ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఐజ అఖిలపక్ష కమిటీ అధ్యక్షులు చాకలి ఆంజనేయులు, దండోరా ఆంజనేయులు, నాగర్ దొడ్డి వెంకట రాములు, మెడికల్ తిరుమల్ రెడ్డి, బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు అశ్వ మారెప్ప, వెంకటేష్, డాక్టర్ తాహెర్, డాక్టర్ రాజు, రంగు మద్దిలేటి, స్వామి దాసు బి ఆర్ ఎస్ నాయకులు దేవరాజ్, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# ధన్వాడ బాలుర ఉన్నత పాఠశాలనందు నేడు నెట్ బాల్ జట్ల ఎంపిక



**ధన్వాడ మేజర్ న్యూస్ :** రాష్ట్ర నెట్ బాల్ సంఘం అధ్యక్షులు విక్రమ్ ఆదిత్య రెడ్డి ఆదేశాలనుసారం ఈనెల 30 నుండి వచ్చే నెల 1 వరకు తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులో జరిగే 7వ రాష్ట్రస్థాయి సీనియర్ నెట్ బాల్ మహిళల పురుషుల పోటీలలో పాల్గొనుటకు గాను నారాయణ పేట్ జిల్లా జట్టును ఈ నెల 27 సోమవారం నాడు ఉదయం 9 గంటలకు జడ్పీహెచ్‌ఎస్ బాయ్స్ ధన్వాడ క్రీడా ప్రాంగణంలో ఎంపిక నిర్వహిస్తున్నట్లు జిల్లా నెట్ బాల్ సంఘం ప్రతినిధులు డా.రామ్మోహన్ గౌడ్, అంజద్ అలీ తెలిపారు ఈ ఎంపికలో పాల్గొన్నవారు ఆధార్ కార్డు జిరాక్స్ 4 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో రావాలని వారు తెలిపారు

# విత్తన కొనుగోళ్లలో జాగ్రత్తలు అవసరం!

▶▶ నకిలీ విత్తనాలతో జాగ్రత్త ▶▶ ఆఫర్లను చూసి మోసపోవద్దు ▶▶ నాణ్యమైనవి ఎంపిక చేసుకుంటేనే మేలు ▶▶ రైతులకు వ్యవసాయ అధికారుల సూచనలు



మంచాల, మేజర్ న్యూస్ (మే 27) : వానాకాలం సాగుకు సన్నద్ధమవుతున్న రైతులు విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు తప్పనిసరి పాటించాలి. లేకపోతే మొదటికే మోసం వస్తుంది. ప్యాకెట్లపై ఆకర్షిణయమైన ఫోటోలు, తక్కువ ధరలు ఆఫర్లు చూసి మోసపోవద్దు. నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. విత్తనాల బెడద రైతులకు సవాల్‌గా మారింది. అసలు ఏదో, నకిలీ ఏదో గుర్తించలేని విధంగా విత్తనాలు మార్కెట్‌లోకి వస్తుండడంతో రైతులు నష్టపోతున్నారు. స్థానికంగా ప్రభుత్వ గుర్తింపు పొందిన దుకాణాల్లో మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు.

★ తక్కువ ధరలు, ఆఫర్లు నమ్మొద్దు...

వర్షాలు పడితే చాలు రైతుల హడాహుడి మొదలవుతుంది. రోహిణి కార్తె ప్రారంభ నేపథ్యంలో పలు విత్తన కంపెనీలు డీలర్లకు ఆఫర్లు ప్రకటిస్తాయి. ఆ ఆఫర్ల కోసం డీలర్లు రైతులకు విత్తనాలను అంటగడుతున్నారు. వారి మాటలు నమ్మి మోసపోవద్దు. చిన్న చిన్న జాగ్రత్తలు పాటిస్తే నకిలీ విత్తనాల బారిన పడకుండా ఉండవచ్చు.

★ రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు...

1. గుర్తింపు పొందిన దుకాణం నుంచి నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేస్తేనే అధిక దిగుబడులు సాధించి లాభాలు పొందే అవకాశం ఉంటుంది.
2. విత్తనాలు కొన్న అనంతరం దుకాణం నుంచి తప్పనిసరిగా రశీదు తీసుకోవాలి.
3. విత్తనాలు ఏ కంపెనీకి చెందినవో ప్యాకెట్‌పై ఉన్న లేబుల్, లాట్ నంబర్, రశీదుపై నమోదు చేసుకొని, భద్రపరుచుకోవాలి.
4. తొలుత విత్తనాలు మొలకెత్తే శాతాన్ని ప్యాకెట్‌పై చూసి కొనాలి.

★ విత్తనాలపై అవగాహన ఉండాలి

విత్తనాల కొనుగోలుపై రైతులు అవగాహన కలిగి ఉండాలి. కొన్న ప్యాకెట్లలో ఉన్న విత్తనాలు ఎంత శాతం మొలకెత్తుతాయో చూసుకోవాలి. రశీదులు, ప్యాకెట్లను భద్రపరుచుకోవాలి. అనుమతి ఉన్న దుకాణాలలో విత్తనాలు కొనాలి. విత్తనాలు కొనుగోలు సమయంలో నాసిరకమా? కాదా? అనేది చూసుకోవాలి. రైతులకు విత్తన కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామ గ్రామాన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము.- జ్యోతిశ్రీ, మండల వ్యవసాయ అధికారి, మంచాల

## ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి

★ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు బొట్టు జానీ



మంచాల, మేజర్ న్యూస్ (మే 27) : అధికార యంత్రాంగం క్షేత్ర స్థాయిలో పర్యటించి గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల సమస్యలను పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు బొట్టు జానీ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని లోయపల్లి గ్రామంలో ఉపాధి కూలీలతో కలిసి గ్రామపంచాయతీ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనిచేసే ఉపాధి కూలీలకు మస్టర్లు, పే స్లిప్పులు ఇవ్వడం లెదని, దీని వల్ల వారికి ఎంత కూలీ పడుతుందో కూడా తెలుసుకునే అవకాశం లేకుండా పోయిందన్నారు. కూలీలకు పనేచేసే ప్రదేశాలలో తాగునీటితో పాటు సేద తీరడానికి టెంటు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స వంటి కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. ఉపాధి హామీ పనిచేయడానికి పట్టా భూములు లేకపోతే, ప్రభుత్వ భూముల్లో పని కల్పించాలన్నారు. పని చేస్తున్న కూలీలకు రూ. 10 లక్షల ఇన్సూరెన్స్ ను వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిలివేరు రాజు, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు ఈరమళ్ల వెంకటయ్య , రవీందర్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## రమాబాయి అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే27) ఃబడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం, హక్కుల కోసం తమ కుటుంబాన్ని త్యాగం చేసిన గొప్ప త్యాగమూర్తి రమాబాయిఅంబేద్కర్ అని డీసీసీ మాజీ అధ్యక్షుడు పడాల వెంకటస్వామి, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బ్యాగరి ప్రభాకర్, జిల్లా కార్యదర్శి మహేష్, చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్ అన్నారు.మాత రమాబాయ్ అంబేద్కర్ 89వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఆలిండియా అంబేద్కర్ యువజ నంఘం ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... మాత రమాబాయిఅంబేద్కర్ ఒక త్యాగం, ఒక పోరాటమని, ప్రతి మగాడి విజయం వెనకాల ఒక మహిళా ఉంటుందనేదానికి రమాబాయి జీవితం ఉదాహరణ అన్నారు. ఉన్నత చదువుల కోసం బాబా సాహెబ్ అంబేద్కర్ బరోడా మహారాజు సహకారంతో లండన్‌కు వెళితే పిడకలు అమ్మి కుటుంబంతో పాటు వచ్చిన డబ్బులు అంబేద్కర్ చదువులకు పంపేందని, రమబాయికి పుట్టిన ఐదు మంది సంతానంలో నలుగురు పిల్లలకు మందులకు డబ్బులు లేక చిన్నతనంలోనే అనారోగ్యంతో మరణిస్తే ఏమాత్రం అధైర్యపడలేదన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ కోసం జీవితకాల కష్టపడిందన్నారు. అంబేద్కర్ గొప్ప చదువులు చదవడానికి రమాబాయి కృషి గొప్పదన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే మనం స్వేచ్ఛగా బ్రతుకుతున్నామన్నారు. రమాబాయి అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఆలిండియా చేవెళ్ల మండల అధ్యక్షుడు మల్లెపల్లి శ్రీనివాస్, సీపీఐ నాయకులు సుధాకర్, సభ్యులు మల్లేష్ తదితరులు ఉన్నారు.

## ఓంనగర్ కాలనీలో సొంత నిధులతో రోడ్లకు మరమ్మతులు చేయించుకున్న కాలనీవాసులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 27) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ఓంనగర్ కాలనీలో పాడైన రోడ్డును ఎవరూ పట్టించుకోకపోవడంతో ఆ కాలనీవాసులే బాగు చేసుకున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల చుట్టూ తిరిగినా వారు పట్టించుకోకపోవడంతో చేసేది లేక సొంత నిధులు వెచ్చించి రోడ్డుకు మరమ్మతులు చేసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు ఎం.నవీన్‌కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ.. వర్షాకాలం నేపథ్యంలో చినుకు పడితే రోడ్లన్నీ అడుగు లోతు గుంతలు ఏర్పడి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. సమస్య తీవ్ర స్థాయిలో ఉండటంతో ఈ విషయాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్పోరేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి ప్రయోజనం లేకపోవడంతో చేసేది లేక తమ కాలనీవాసులు, ద్వారకామయి కాలనీవాసులు సంయుక్తంగా సొంత నిధులు వేసుకొని రోడ్లపై మట్టిని పోయించి చదును చేయించుకున్నామని తెలిపారు. ఇకనైన కార్పోరేషన్ అధికారులు నిద్రమత్తును వీడి తమ కాలనీలోని రోడ్లకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఓంనగర్ కాలనీవాసులు, ద్వారకామయి కాలనీవాసులు పాల్గొన్నారు.

## లేమూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు జక్కుల కృష్ణ ముదిరాజ్



కందుకూరు, మేజర్‌న్యూస్ (మే 27): మండల పరిధిలోని లేమూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటీని ప్రకటించారు. శసోమవారం ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో9 మంది డైరెక్టర్లతో నూతన కమిటిని ప్రకటించారు. అధ్యక్షులుగా జక్కుల కృష్ణ ముదిరాజ్, కార్యదర్శి ఎడ్ల రాజశేఖర్ ముదిరాజ్, కార్యవర్గ సభ్యులు బుట్టి సంజీవ, భాషమోని కిరణ్, ఎడ్ల శివ ,యాస బాలకృష్ణ, భాషమోని శ్రీధర్, బుట్టికృష్ణ ముదిరాజ్ లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, మండల గౌరవ అధ్యక్షులు ఎడ్ల బాబురావ్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ డిల్లీ గణేష్ ముదిరాజ్, గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఎడ్ల మహేందర్ ముదిరాజ్, డిల్లీ బాలకృష్ణ, ఎడ్ల నారాయణ, భాషమోని యాదయ్య, బుట్టి నర్సిఃయ, డిల్లీ లక్ష్మయ్య, డిల్లీ రామకృష్ణ, డిల్లీ కేశవులు, ఎడ్ల దేవేందర్, జక్కుల రాజు,కాల్వ శ్రీనాథ్, డిల్లీ రవి చంద్ర, భాషమోని భిక్షపతి, ఎడ్ల రవిందర్, భాషమోని పాండు, ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మాడ్గుల నర్సరీని పరిశీలించిన జడ్‌పి సిఇఓ కృష్ణారెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ ( మే 27): మాడ్గుల మండల పరషత్ కార్యాలయాన్ని సోమవారం రంగారెడ్డి జిల్లాపరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కృష్ణారెడ్డి సందర్శించారు. ఈసందర్భంగా మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఇంచార్జ్ ఎంపిడిఓ సరస్వతి, ఎంపిఓ వేజన్నలతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాడ్గుల గ్రామపంచాయతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నర్సరీని ఆయన పరిశీలించారు. వర్షాకాలం ఆరంభం నాటికి నర్సరీ మొక్కలు సిద్ధం చేసేలా చూడాలని అధికారులు, పంచాయతి కార్యదర్శికి సూచించారు. ఆయన వెంట ఇంచార్జ్ ఎంపిడిఓ, ఎంపిఓలతో పాటు పంచాయతి కార్యదర్శి జంగయ్య, సిబ్బంది ఉన్నారు.

## రాష్ట్ర పాడిపరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పార్టీ శ్రేణులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 27) : రాష్ట్ర పాడిపరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ జన్మదినం సందర్భంగా ఆయనకు పార్టీ శ్రేణులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన నివాసానికి తరలివెళ్లి ఆయనను శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించారు. పాడి పరిశ్రమ చైర్మెన్ హోదాలో జన్మదిన వేడుకలు చేసుకోవడంతో ఆయనకు శుభాకాంక్షలు తెలుపడానికి ప్రజలు, నాయకులు బారులు తీరారు.

## నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శ్రేణులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 27) : నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు ఆయన నివాసానికి తరలివెళ్లారు. అశోక్ యాదవ్ జన్మదినం సందర్భంగా స్థానిక నాయకుడు సతీష్‌కుమార్, జల్లి వెంకటేష్‌లు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ చైర్మెన్ కస్తూరి నరేందర్, శ్రీధర్, జ్ఞానేశ్వర్, కిరణ్, వినోద్, రాము తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో నకిలీ విత్తనాలు..!

## నేరుగా రైతులకు అంటడుగుతున్న దళారులు

● పట్టుబడిన 9 క్వింటాళ్ల 72 కిలోల నకిలీ పత్తి విత్తనాలు



హస్నాబాద్‌లో పట్టుబడిన నకిలీ పత్తి విత్తనాలను చూయిస్తున్న ఎస్ఐ భరత్‌రెడ్డి

కొడంగల్, మేజర్ న్యూస్ (మే 27): విత్తు దగ్గరే అన్నదాత చిత్తవుతున్నాడు. కొందరు వ్యాపారులు నకిలీ విత్తనాలతో అన్నదాతలను నిండా ముంచుతున్నారు. అధికారులు దాడులు చేస్తున్నా... అక్రమ వ్యాపారానికి పూర్తి స్థాయిలో మాత్రం అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. నకిలీ విత్తనాలను అరికట్టాలనే ఉద్దేశంతో వ్యవసాయ శాఖ, పోలీసు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. దీంతో దళారులు గుట్టుచప్పుడు కాకుండా నేరుగా రైతులకే విత్తనాలు పంపిణీ చేసే విధంగా ప్లాన్ చేశారు. ముఖ్యంగా తెలంగాణ, కర్నాటక సరిహద్దులోని కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని మారుమూల గ్రామాల్లో నకిలీ పత్తి విత్తనాల దందా యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. దళారులు గ్రామాల్లో ఏజెంట్‌లను ఏర్పాటు చేసుకొని వారి ద్వారా రైతుల దగ్గరికే వెళ్లి విత్తనాలు అంటగడుతున్నారు. ఖరీఫ్‌లో పత్తి పంట ఎంత వేస్తున్నారు, పొలం ఎంత ఉంది, ఎలాంటి విత్తనాలు కావాలో ఆరా తీస్తున్నారు. పత్తి కాయలు పెద్దగా వచ్చేది ఒక ధర, చిన్నగా వచ్చేది కొంచెం ధర తక్కువకే ఇస్తామని చెబుతున్నారు. ఎన్ని ప్యాకెట్లు కావాలో చెబితే తొలకరి జల్లులు పడక ముందే ఇంటికే పంపిస్తామంటున్నారు.కొడంగల్ మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో ఆదివారం 9 క్వింటాళ్ల 72 కిలోల పత్తి విత్తనాలు పట్టుబడినట్లు కొడంగల్ ఎస్ఐ భరత్‌రెడ్డి తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు మండల వ్యవసాయ అధికారిణి లావణ్య, సిబ్బందితో కలిసి హస్నాబాద్ గ్రామానికి చెందిన బోయిని ఆశప్ప ఇంట్లో తనిఖీ చేయగా 9 క్వింటాళ్ల 72 కిలోల పత్తి విత్తనాలు పట్టుబడినట్లు తెలిపారు. నకిలీ పత్తి విత్తనాల గురించి బోయిని ఆశప్పను విచారించగా కోస్గి మండలం సర్జాఖాన్‌పేట్‌కు చెందిన మునిగారి హన్మయ్య, ప్రకాశం జిల్లా ఇడుపులపాడు గ్రామానికి చెందిన వేణు ఇద్దరు కలిసి హస్నాబాద్ గ్రామ పరిసర ప్రాంతాల్లో ఎక్కువ ధరకు విక్రయించాలనే ఉద్దేశంతో బోయిని ఆశప్ప ఇంట్లో గదిని అద్దెకు తీసుకొని నిల్వ ఉంచినట్లు తెలిసిందన్నారు. ఈ సంఘటనపై మండల వ్యవసాయ అధికారిణి లావణ్యతో పంచనామ నిర్వహించగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ద్వారా నిషేధించబడిన నకిలీ పత్తి విత్తనాలను విక్రయించినా, నిల్వచేసినచట్ట రీత్యాచర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. లైసెన్స్ ఉన్న దుకాణాల్లోనే కొనుగోలు చేయాలిశంకర్‌రాథోడ్, ఏడీఏ, కొడంగల్ రైతులు లైసెన్స్ ఉన్న ఫర్టిలైజర్స్ దుకాణాల్లోనే విత్తనాలు కొనుగోలు చేయాలి. రశీదు తప్పనిసరిగా తీసుకోవాలి. నకిలీ విత్తనాలు, నిషేధిత గడ్డి మందులు వేయడంతో భూములు పాడైపోతాయి. నకిలీ విత్తనాలను అరికట్టేందుకు పోలీసుల సహాయంతో తనిఖీలు నిర్వహిస్తున్నాం. నకిలీ విత్తనాలు కొనుగోలు చేయరాదని రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. రైతులు నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి నష్టపోవద్దు. అపరిచిత వ్యక్తుల దగ్గర లూజ్ విత్తనాలు కొనుగోలు చేయొద్దు, ఎవరైనా లూజ్ విత్తనాలను విక్రయిస్తున్నట్లు తెలిస్తే వ్యవసాయ శాఖ, పోలీసులకు సమాచారం అందించాలి. రైతులు విత్తనాల కొనుగోలు సమయంలో రశీదు తప్పనిసరిగా తీసుకొని పంట కోత దశకు వచ్చేంత వరకు రశీదు, విత్తన ప్యాకెట్ భద్రపర్చుకోవాలి. ఫర్టిలైజర్స్ దుకాణాల్లో ధర సూచిక బోర్డు, ప్యాకెట్ వెనక భాగంలో తయారి, గడువు ముగింపు తేదిలు, ఏ కంపెనీ విత్తనాలనే విషయాలను రైతులు గమనించి కొనుగోలు చేయాలి.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

● కార్పొరేటర్ బైటింటి శారద ఈశ్వర్ రెడ్డి

● కార్మికులకు నిత్యవసర సరుకులు అందజేసిన జానకి గంగాధర్



మేడిపల్లి మేజర్ న్యూస్ (మే 27): పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని పీర్జాదిగూడ కార్పొరేషన్ 3 వ డివిజన్ కార్పొరేటర్ బైటింటి శారదా ఈశ్వర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మూడో డివిజన్ సాయిశ్వర్య కాలనీలో నివాసం ఉండే జానకి గంగాధర్ దంపతులు పారిశుధ్య కార్మికుల సేవలను కొనియాడుతూ ప్రతి సంవత్సరం పారిశుద్ధ కార్మికులకు నిత్యవసర వస్తువులను స్థానిక కార్పొరేటర్ శారదా ఈశ్వర్ రెడ్డి చేతుల మీదులుగా కార్మికులకు నిత్యవసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు నిత్యవసర వస్తువులు అందజేసి జానకి గంగాధర్ దంపతులు ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారని అన్నారు.ఈ కార్యక్రమంలో 13వ డివిజన్ కార్పొరేటర్ తూముకుంట్ల లక్ష్మీప్రసన్న శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు విత్తనాలు కొనుగోలులో జాగ్రత్తగా ఉండాలి

● జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్



పూడూరు మేజర్ న్యూస్ (మే 27): రైతులు విత్తనాల కొనుగోలు విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ సూచించారు. వ్యవసాయ శాఖ గుర్తింపు పొందిన డీలర్ల నుండి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని అన్నారు. సోమవారం మండల పరిధిలోని మన్నెగూడ గ్రామంలో రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు లూజుగా ఉన్న సంచుల నుండి కొనరాదన్నారు రైతులు విత్తనాలు కొనుగోలు చేసే దుకాణదారు నుండి తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలని తెలిపారు. విత్తన ప్యాకెట్స్ ను బిల్లును భద్రపరచుకోవాలని రైతులకు సూచించారు. రైతులకు ఏమైనా సందేహాలు ఉంటే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిగి ఏడిఏ డివిఎస్ లక్ష్మీకుమారి, కొడంగల్ ఏడిఏ శంకర్, ఎంఏఓ తులసిరాం, ఏఈఓ లు రాంబాబు, గీత ఇలియాస్ శిరీష, వర్షా, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కోటపల్లి చెరువులో చేపల రభస

= రాత్రి నుంచి జరిగిన గొడవ సద్దుమణిగింది

= ఎఫ్‌డిఓ సౌజన్య



తరలించడంలో ఆలస్యం కావడంతో మృతి చెందిన చేపలు

కోటపల్లి మేజర్ న్యూస్ మే 27: కోటపల్లి ప్రాజెక్టులో త్రిసబ్య కమిటీకి సమాచారం ఇవ్వకుండా స్థానిక చైర్మన్ చేపలు పట్టే విషయంలో రభస మొదలైంది. కోటపల్లి ప్రాజెక్టులో చేపలు పట్టే విషయంలో గతంలో స్థానికుల మధ్యన గొడవలు రాజు కోవడంతో కోర్టు వరకు ఈ విషయాన్ని తీసుకపోగా కోర్టు అధికారుల ప్రమేయంతో చేపలు పట్టించుకోవాలని చూసిస్తూ ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎఫ్డిఓలతో త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసింది. కోటపల్లి చెరువులో చేపలు పట్టాలంటే త్రిసబ్య కమిటీకి సమాచారం ఇచ్చాకే పట్టాల్సి ఉండగా .. ఎలాంటి సమాచారం లేకుండా తమకు కోర్టు ఆర్డర్ ఉందని ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకి స్థానిక చైర్మన్ రావిరాల ఆనందు కొంతమంది మత్స్యశాఖ సభ్యులు, ఇతర ప్రాంతాల నుంచి కొంతమంది సభ్యులను రప్పించి వలలు వేసి చేపలను పట్టించారు. ఈ విషయంలో కొంతమంది సభ్యులు గొడవకు దిగి సమాచారం లేకుండా చేపలు పడుతున్నారని ఎఫ్డిఓ కు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న ఎఫ్డీఓ సౌజన్య దారూరు పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించి అక్కడ ఉన్న వాహనాలను సీజ్ చేయాలని కోరారు. స్పందించిన దారూరు పోలీసులు అక్కడికి వెళ్లి వాహనాలను సీజ్ చేసి దారూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆదివారం రాత్రి 10:00కు సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించడం జరిగిందని ఎఫ్ డి ఓ తెలిపారు. అప్పటికే సగం చేపలను వాహనాల్లో పెట్టడం జరిగింది కావున చేపలు మృత్యువాత చెందుతాయని భావించిన ఎఫ్ డి ఓ దారూర్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి రిలీజ్ ఆర్డర్ తీసుకొని వాహనాలను కోటిపల్లి ప్రాజెక్టుకు రప్పించి మరిన్ని చేపలను లోడ్ చేయించి వాహనాలను అక్కడి నుండి పంపించడం జరిగింది. కోట్పల్లి ప్రాజెక్టు నుంచి వాహనాలను తరలించే క్రమంలో మరి కొంతమంది సభ్యులు వాహనాలను అడ్డగించి వేలంపాట వేయాలని కోరగా... చైర్మన్ వద్ద కోర్టు ఆర్డరు ఉన్న విషయము తమకు చెప్పకుండా చేపలు పట్టడం తప్పుగా భావించారు. తీసిన చేపలు వృధా పోతాయని వాహనాలను అడ్డుకున్న వారికి సమజాయించి వాహనాలను పంపించడం జరిగిందని ఎఫ్డిఓ సౌజన్య తెలిపారు.



కోటపల్లి ప్రాజెక్టు వద్ద సమాచారాన్ని తెలుసుకుంటున్న ఎఫ్డిఓ సౌజన్య

# బిజెపి నాయకులకు దాస్పళ్ల హెూటల్‌లో దావత్ ఇచ్చిన కొండా

వికారాబాద్, మేజర్ న్యూస్ (మే 27): చేవెళ్ల మాజీ ఎంపీ, బిజెపి పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి, కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో తన గెలుపుకై విశేషమైన కృషి చేసిన బిజెపి పార్టీ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతగా హైదరాబాద్‌లోని దస్పళ్ల హెూటల్‌లో లంచ్ ఏర్పాటు చేసి వారితో ముచ్చటించి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి భార్య కొండా సంగీతా రెడ్డి, కుమారుడు విశ్వజిత్ రెడ్డి, బిజెపి పార్టీ, వికారాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్ల నందు, కోట్ పల్లి ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, ధారూర్ పిఏసిఎస్ వైస్ చైర్మన్ రాజునాయక్, వికారాబాద్ మండల వైస్ ఎంపీపీ కొండి రాములు, ఎంపీటీసీలు శ్రీకాంత్ రెడ్డి, బంద్యయ్య, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాండు గౌడ్, నాయకులు శరణారెడ్డి, మాజీ సర్పంచ్ యాదవరెడ్డి, సీనియర్ నాయకులు పతంగి పాండు, శివకుమార్, క్రిష్ణ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

● కంచె ఏర్పాటు చేయాలని గ్రామస్తుల వినతి



దోమ, మేజర్‌న్యూస్ (మే 27): దోమ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి పెద్దతండలో రోడ్డు పక్కనే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కంచ లేకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని పలుమాలు లూకా జీవాలు కూడా మృత్యువాత పడ్డాయని కావున అధికారులు స్పందించి ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కంచ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు.

# పారిశుద్ధ్య లోపం...జల్ పల్లి ప్రజలకు శాపం



- ఎక్కడ చూసినా మురుగు కాలువలు
- మరోపక్క పశువుల దొడ్లతో పరేషాన్
- నిద్రమత్తులో మున్సిపల్ అధికారులు





జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 27):జల్ పల్లి మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం లోపం వల్ల ప్రజలకు శాపంగా మారుతుంది.మున్సిపాలిటీలోని పలు వార్డులలో పారిశుద్ధ్య సమస్యలు పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.అపరిశుభ్రత తాండవిస్తూ ప్రజలు అనారోగ్యానికి గురికాక తప్పదంటున్నారు.మున్సిపాలిటీలో ఎక్కడ చూసినా డ్రైనేజీ మురుగు, చెత్తాచెదారాలతో దర్శనాలు ఇస్తున్నాయి.వాటికి తోడు పందులకు నిలయంగా మారుతున్నాయి.మరోపక్క పశువుల దొడ్డి నుంచి వచ్చే వ్యర్థాలు డ్రైనేజీలో కలుస్తూ భరించలేని వాసనతో జనాలు అవస్థలు పడుతున్నారు.జల్ పల్లి మున్సిపాలిటీ 16,17,18,19,20 వార్డులోని ప్రజలు డ్రైనేజీ సమస్యలతో అల్లాడుతున్నారు.ఆ వార్డులో ఉన్న ప్రజలు పారిశుద్ధ్య లోపంతో అనారోగ్యాలకు గురవుతున్నామంటున్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ రోగాలకు అడ్డాగా మారుతున్న, కాని మున్సిపల్ అధికారులు మాత్రం స్పందించరు ఎందుకని ప్రశ్నిస్తున్నారు స్థానిక ప్రజలు.ప్రభుత్వం మారింది,ఇక్కడున్న కమిషనర్లు మారారు అయినా కానీ జల్ పల్లి మున్సిపాలిటీలో సమస్యలు మాత్రం తీరడం లేదని ఆవేదన చెందుతున్నారు.మరోపక్క మున్సిపాలిటీలోని 20వ వార్డు శ్రీరామ కాలనీ ఫిరంగి నాళాలలో డ్రైనేజీ నీరు చేరి, చెత్త చెదారాలతో నిండి భూగర్భ జలాలు సైతం కలుషితమవుతున్నాయంటున్నారు. ఇన్ని సమస్యలు జల్ పల్లి మున్సిపాలిటీలో విలయ తాండవం చేస్తుంటే అధికారులు మాత్రం మున్సిపల్ ఆఫీస్ కు వచ్చామా వెళ్ళామా అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.సమస్యలపై ప్రజలు ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన తూతూ మంత్రంగా పనులు కానిస్తున్నారే తప్ప శాశ్వత పరిష్కారం లభించడం లేదంటున్నారు.అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజీ,రోడ్ల సమస్యలు పరిష్కరించాలని, రోడ్ల వెంబడి చెత్తాచెదారాన్ని తొలగించాలని, అలాగే ఫిరంగి నాళాల అభివృద్ధి చేసి భూగర్భ జలాలు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# బీజేఎంసీ నూతన కార్యాలయ పనులను పరిశీలించిన మేయర్ లతా ప్రేమ్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 27) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో కార్పోరేషన్ కార్యాలయంలో అన్ని వసతులు ఉండేలా చూస్తామని కార్పోరేషన్ నూతన మేయర్ లతా ప్రేమ్‌గౌడ్ అన్నారు. సోమవారం కార్పోరేషన్ నూతన భవన నిర్మాణ పనులను మేయర్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డితో కలిసి సందర్శించారు. పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా చేపట్టాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కార్పోరేషన్ కార్యాలయానికి వచ్చే వారు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూస్తామన్నారు. ఈ మేరకు అధికారులతో ఎప్పటికప్పుడు చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించారు. సాధ్యమైనంత త్వరగా పనులను పూర్తి చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర, కార్పొరేటర్లు నిఖిలా సంగారెడ్డి, అనిత వెంకటేష్, అస్లాంబిన్ అబ్దుల్లా, రవీందర్‌రెడ్డి, ప్రశాంత్ నాయక్, నాయకులు ప్రేమ్‌గౌడ్, రాజిరెడ్డి, సంగారెడ్డి, గోపాల్ ముదిరాజ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాబోయే వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**మొదటిపేజీ తరువాయి...** ఒక్కో ట్యాంకు వారీగా మంచినీటి ట్యాంకులను శుభ్రం చేయించాలని, నివాస ప్రాంతాల నడుమ వర్షపు నీరు నిలువ ఉండకుండా చూడాలన్నారు. ఎక్కడైనా నీరు నిలువ ఉంటే దోమల వ్యాప్తిని నిరోధించేందుకు వీలుగా ఆయిల్ బాల్స్ వేయించాలని అన్నారు. శానిటేషన్, తాగునీటి సరఫరా విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యానికి తావు కల్పించినా, సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున అధికారులు, సిబ్బంది అందరూ అంకితభావంతో విధులు నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల విషయంలో ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని ఆదేశించారు. సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లకు చెందిన విద్యార్థులు ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు వీలుగా వారిని బయటకు వెళ్లేందుకు అనుమతించకూడదని తెలిపారు. ఎక్కడ కూడా అవాంఛనీయ ఘటన జరుగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా షార్ట్ సర్క్యూట్ తో విద్యుత్ ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నందున, అవసరమైన చోట తక్షణ మరమ్మతులు జరిపించాలని ఆదేశించారు. భారీ వర్షాల వల్ల విద్యుత్ సరఫరా వ్యవస్థకు ఆటంకం లేకుండా యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టాలని సూచించారు. నివాస ప్రాంతాలకు కరెంటు సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా పకడ్బందీగా వ్యవహరించాలని, ఎక్కడైనా సాంకేతిక సమస్య తలెత్తిన వెంటనే పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా క్షేత్ర స్థాయిలో స్పెషల్ ఆఫీసర్లుగా కేటాయించబడిన అధికారులు పరిశీలించి గ్రామాల వారీగా నివేదికలు సమర్పించాలని తెలిపారు. వరద నీటి ప్రవాహానికి రహదారులను దెబ్బతినే అవకాశం ఉన్నందున ముందుగా గుర్తిస్తూ, తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ అధికారులకు సూచించారు. ఎక్కడ కూడా ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. దెబ్బతిన్న చెరువులు, చెక్ డ్యాంలు, కాల్వలు తదితర వాటి వివరాలను సేకరించి నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఆమనగల్లు అభివృద్ధికి బిఆర్ఎస్ నాయకులు ఏం చేశారో చెప్పాలి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 27)గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం అమనగల్ ప్రజలకు ఎమీ చేశారో చెప్పాలని బిజెపి ఆమనగల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీకార్ సింగ్ డిమాండ్ చేశారు. సోమవారం ఆమనగల్లు లో విలేకరులతో మాట్లాడుతూ ఈరోజు ఆమనగల్లు డివిజనల్ కార్యాలయం బిఆర్ఎస్ నాయకులకు గుర్తుకు రావడం విచారకరమని,ఐదు సంవత్సరాలు అధికారం అనుభవించి అధికారం కోల్పోగానే గుర్తుకొస్తుందా అని ఆయన ప్రశ్నించారు. పదవుల కోసం పెదవి విప్పని మీరు మాట్లాడడం చాలా హాస్యాస్పదం గా ఉందని, పదవికాలం దగ్గర పడడంతో కొత్త డ్రామాలు తెరలేపుతున్నారనీ ఆరోపించారు. అమనగల్ ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారనీ గతంలో ఉన్న అగ్రికల్చర్ ఏడి కార్యాలయం తరలిపోతుంటే ఏమి చేశారో చెప్పాలని ఆయన తెలిపారు. నిజంగా ఆమనగల్ అభివృద్ధి చేయాలనే సంకల్పం ఉంటే ఎందుకు షాపింగ్ కాంప్లెక్, ఆర్డిఓ ఆర్టిఏ కార్యాలయాలు ఎందుకు తీసుకురాలేదో ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. వార్డ్ నెంబర్ నుండి ముఖ్యమంత్రి వరకు అధికారంలో ఉన్నది మీరేనని, అప్పుడు ఎందుకు గుర్తు రాలేదన్నారు. అధికారంలో ఉన్న నాడు మాటలు కోటలు దాటయనీ, అభివృద్ధి శూన్యం అని ఈ విషయాన్ని మున్సిపాలిటీ ప్రజలు గమనిస్తున్నారనీ శ్రీకాంత్ సింగ్ చెప్పారు. సమావేశంలో నాయకులు నరేందర్ నాయక్, కర్ణ, మహేష్, వరికుప్పల శ్రీను, శ్రీధర్ రెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ పార్వతీ రామలింగేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం





ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (మే 27 ): శ్రీ పార్వతీ రామలింగేశ్వరస్వామి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని దండుమైలారం తాజా మాజీ సర్పంచ్, శ్రీ పార్వతీ రామలింగేశ్వరస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ రావణమోని మల్లీశ్వరి జంగయ్య ముదిరాజ్ అన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని దండుమైలారం గ్రామంలో శ్రీ శ్రీ పార్వతీ రామలింగేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పచ్చుటి పందిరిలో శ్రీ పార్వతీ రామలింగేశ్వరస్వామి కళ్యాణం నక్షత్రయుక్త అభిజిత్ లగ్న పుష్కరాంశ సుముహూర్తమున శ్రీ పార్వతీ రామలింగేశ్వరస్వామి కళ్యాణం వేధిపండితుల మత్రోచ్చారణలు, వాయిద్యాలతో వేలాది భక్తుల మధ్య వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవంలో గ్రామ మాజీ సర్పంచ్, ఆలయ కమిటీ చైర్మన్ రావణమోని మల్లీశ్వరి జంగయ్య ముదిరాజ్ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం గ్రామంలో శ్రీ పార్వతీ రామలింగేశ్వరస్వామి కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. శ్రీ పార్వతీ రామలింగేశ్వరస్వామి దయతో ప్రజలంతా సుఖ,సంతోషాలతో పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆ పార్వతీ రామలింగేశ్వరస్వామిని వేడుకున్నట్లు తెలిపారు. శ్రీ పార్వతీ రామలింగేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం భక్తులు శ్రీ పార్వతీ రామలింగేశ్వరస్వామి వారికి, అమ్మవారికి తమ మొక్కులను చెల్లించుకున్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో గ్రామస్థులు, చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు కూడా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సివరేజ్ ఔట్ లెట్ అధికారులతో పరిశీలించిన కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్



కాప్రా, మేజర్ న్యూస్ : చర్లపల్లి డివిజన్ పరిధిలోని భరత్ నగర్ లో 25 మీటర్ల సివరేజ్ ఔట్ లేట్ పాక్షికంగా దెబ్బతినడంతో సోమవారం స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి యూజీడీ ఏఈ సందీప్, ఇంజనీరింగ్ ఏఈ కీర్తి ల ను త్వరితగతిన పనులను పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దానం నాగేందర్‌ను కలిసిన మురళీగౌడ్



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: పార్లమెంట్ ఎన్నికల్లో దానం నాగేందర్ విజయం సాధించడం ఖాయమని ఇందుకు తగిన సమీకరణాలతో దానం నాగేందర్‌కి వివరించినట్లు జుబ్లీ హిల్స్ కంటెస్టెడ్ ఎంఎల్ఏ జి. మురళి గౌడ్ పేర్కొన్నారు. సోమవారం జుబ్లీ హిల్స్‌లో మాట్లాడుతూ బిఆర్ఎస్ పై విరక్తి చెందిన ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నతరుణంలో దానం నాగేందర్ గెలుపు ఖాయమని, ఇందుకు వివిధ నియోజకవర్గాల సమీకరణలు అనంతరం అంచనాకు వచ్చామని మురళి గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ నింకలిసి వివిధ అంశాల గురించి మురళిగౌడ్ చర్చించారు.

# కొంపల్లిలో దాదూస్ అవుట్ లెట్స్ ప్రారంభం

హైదరాబాద్ మేజర్ న్యూస్ : సాంప్రదాయ మరియు సమకాలీన భారతీయ స్వీట్లు మరియు స్నాక్స్‌కు ప్రసిద్ధి చెందిన ప్రఖ్యాత బ్రాండ్ దాదూస్ తమ సరికొత్త అవుట్‌లెట్‌ను హైదరాబాద్‌లోని కొంపల్లిలో ప్రారంభించింది. ఈ తాజా అవుట్‌లెట్ వారి అతిపెద్ద అవుట్ లెట్స్ లో ఒకటిగా నిలవడమే కాకుండా నగరంలో వారి పదవ స్టోర్ గా నిలుస్తుంది, అన్ని రకాల ఉత్పత్తులను సౌకర్యవంతంగా ఒకే చోట ఇక్కడ అందించనున్నారు. ఈ కేంద్రం యొక్క ప్రధాన ఆకర్షణ ఈవెంట్‌లు మరియు సామాజిక కార్యక్రమాలను హోస్ట్ చేయడానికి ఆకట్టుకునే కన్వెన్షన్ స్పేస్ తో బాంక్వెట్స్ ను పరిచయం చేయడం. ఐదు అంతస్తుల భవనం మొత్తం పది వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో దాదుస్ స్వీట్స్ మరియు మసాలా రిపబ్లిక్ రెండింటినీ కలిగి ఉంటుంది. అవార్డు-గెలుచుకున్న రెస్టారెంట్ మసాలా రిపబ్లిక్. ఇది భవనం యొక్క మొదటి అంతస్తులో వుంది , నగరంలోని ఆహార ప్రియుల కోసం ప్రాధాన్యతా ఎంపికగా ఇది మారింది. దాని ప్రఖ్యాత ఆల్-వెజిటేరియన్ మెనూతో, వారు శాఖాహార భోజన ప్రియుల ప్రాధాన్యతలను తీర్చగల అనేక రకాల వంటకాలను అందిస్తారు. అసాధారణమైన ఆహారం మరియు డెజర్ట్‌లను అభినందిస్తున్న యువత , నగర వాసుల అభిరుచులను తీర్చడానికి ఇది రూపొందించబడింది. మసాలా రిపబ్లిక్‌లోని మెనూ లో ఫ్యూజన్ చాట్, మోడరన్ ఇండియన్, కాంటినెంటల్, చైనీస్ మరియు ఇతర రకాల శ్రేణి వంటకాలు అందుబాటులో ఉంటాయి . శాఖాహారం పట్ల రెస్టారెంట్ యొక్క అంకితభావం వారి ట్యాగ్‌లైన్, ది వెజిటేరియన్ లో ప్రతిబింబిస్తుంది. ఇక నుంచి కొంపల్లి నివాసితులు బొబ్బట్లు, బెల్లం అరిసెలు, పూతరేకులు, కాజు పాకం, అలాగే చెక్కలు, చెకోడీలు, ముర్రుక్కులు, సకినాలు మరియు దాదూస్ వద్ద మరిన్ని పదార్థాలు వంటి వివిధ రకాల నంకీన్‌లతో సహా దక్షిణ భారత స్వీట్‌ల ప్రత్యేక అవకాశాలతో సహా ప్రామాణికమైన మరియు నాణ్యమైన మిఠాయిలను తినవచ్చు. దాదూస్ భారతదేశ వ్యాప్తంగా మిఠాయ్ నుండి సాంప్రదాయ దక్షిణ భారత స్వీట్లు మరియు సావరీస్ వరకు అనేక రకాల విందులను అందిస్తుంది, బహుమతిగా ఇవ్వడానికి అనువైన ఆధునిక మిఠాయ్, టర్కిష్ డెలికేసీలు, డ్రై ఫ్రూట్స్, మోతీచూర్ జెలాటో మరియు రోజ్ ఖీర్ జెలాటో వంటి ఫ్యూజన్ ఫ్లేవర్‌లలో అధిక నాణ్యత గల జెలాటో మరియు బేకరీ వస్తువుల ఎంపిక ప్రాంగణంగా నిలుస్తుంది. మేడ్చల్‌లోని కొంపల్లిలోని కొత్త బ్రాంచ్ ఇప్పుడు వినియోగదారులకు మరిన్ని అవకాశాలను అందిస్తుంది. ఒక ప్రత్యేకమైన ఫీచర్ ఇంటరాక్టివ్ గిఫ్ట్ స్టేషన్ ఇక్కడ వుంది, కస్టమర్‌లు ఏ సందర్భానికైనా వ్యక్తిగతీకరించిన గిఫ్ట్ హ్యాంపర్‌లను ఇక్కడ సృష్టించవచ్చు. ఈ హాంపర్‌లు మరియు గిఫ్ట్ బాక్స్‌లు పూర్తిగా అనుకూలీకరించదగినవి మరియు కస్టమర్ కోసం అక్కడికక్కడే అసెంబుల్ చేయబడతాయి. ఈ సందర్భంగా దాదూస్ యజమాని రాజేష్ దాదు మాట్లాడుతూ, "హైదరాబాద్‌లోని కొంపల్లిలో మా సరికొత్త అవుట్‌లెట్‌ను ప్రారంభించడం పట్ల మేము చాలా సంతోషిస్తున్నాము. మేము ఈ కొత్త ప్రదేశం మరియు మా తాజా బాంక్వెట్ ప్లేస్ గురించి నమ్మకంగా ఉన్నాము . మేము ఇక్కడ నుండి గొప్ప విజయాన్ని ఆశిస్తున్నాము. మా బ్రాండ్ ఇటీవలి సంవత్సరాలలో వేగంగా విస్తరిస్తోంది . ఈ సంవత్సరం రాబోయే అత్యాధునిక ఫ్యాక్టరీ స్థాపనతో గణనీయమైన వృద్ధికి సిద్ధంగా ఉంది. ఈ కొత్త అవుట్‌లెట్ దాదుస్ గ్రూప్ మొత్తం పోర్ట్‌ఫోలియోను మెరుగుపరుస్తుంది. మేము సమీప భవిష్యత్తులో మరిన్ని శాఖలను ఆవిష్కరించడానికి ప్రణాళికలు కలిగి ఉన్నాము . నగరం యొక్క ఆతిథ్య పరిశ్రమలో ఒక ముద్ర వేయడానికి సిద్ధంగా ఉన్నాము..." అని అన్నారు మేనేజింగ్ పార్టనర్ . ముస్కాన్ దాదు మాట్లాడుతూ "మా కలెక్షన్ కు మరో అసాధారణమైన స్టోర్‌ని జోడించడం పట్ల మేము సంతోషిస్తున్నాము. ఎటువంటి సందేహం లేకుండా, మా తాజా సేవలు మా వినియోగదారులకు పూర్తి సంతృప్తిని అందిస్తాయి. సమీప భవిష్యత్తులో, విమానాశ్రయంలో మరో రెండు దుకాణాలు మరియు నగరంలో ఒకటి తెరవడానికి మేము ప్లాన్ చేస్తున్నాము. మా రాబోయే ఎగుమతి ప్రణాళికలతో మా మిథాయ్ హస్తకళ యొక్క గౌరవప్రదమైన సంప్రదాయాలు సరిహద్దులు దాటి వెళ్లేలా చూడడమే మా లక్ష్యం. మా ప్రధాన లక్ష్యం నాణ్యతలో శ్రేష్ఠతకు ప్రాధాన్యత ఇవ్వడం, కస్టమర్ అంచనాలను అధిగమించడం, వారిని మా సాంస్కృతిక పరిజ్ఞానంలో లీనమయ్యేలా చేయటం మరియు ప్రత్యేకమైన దాదూ స్పర్శతో వేడుకలను మెరుగుపరచడం..." అని అన్నారు.






స్వాతంత్ర్య సమరయోధులు భారతదేశ మొదటి ప్రధానమంత్రి గౌరవనీయులు శ్రీ పండిత్ జవహర్ లాల్ నెహ్రూ గారి వర్ధంతిని పురస్కరించుకొని ఈరోజు గాంధీభవన్లో వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీమతి పి విజయ రెడ్డి (కంటెస్టెడ్ ఎమ్మెల్యే మరియు ఇంచార్జ్ ఖైరతాబాద్ నియోజకవర్గం) కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎస్కే షరీఫ్ గారు, ఖైరతాబాద్ డిసిసి ఎస్టీ సెల్ అధ్యక్షులు ధనరాజ్ రాథోడ్ గారు, ఖైరతాబాద్ నియోజకవర్గ మైనార్టీ చైర్మన్ ముజఫర్ అలీ గారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఖైరతాబాద్, మేజర్ న్యూస్:




కాప్రా, మేజర్ న్యూస్.. మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీలో ని సమస్యలను ,ఖాళీ ప్లాట్ లో ఉన్న మినీ డంపింగ్‌ను సోమవారం స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ పరిశీలించారు. ఈసందర్భంగా ప్రభుదాస్ మాట్లాడుతూ కాలి ప్లాట్ లో భారీ మొత్తంలో చెత్త ఉండడం వల్ల స్థానిక ప్రజలకు ఇబ్బందికరంగాను, దుర్వాసనతో కూడిన వాతావరణం అనారోగ్యాలకు కారణంగా ఏర్పడే అవకాశం ఉందని ఆయన అన్నారు. వర్షాల కారణంగా కూడా పేరుకుపోయిన చెత్తనంత కూడా పూర్తిగా తొలగించే విధంగా అధికారులతో చర్చించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పాండాల నరసింహ గౌడ్ సెక్రెటరీ సంజయ్ నాయక్ ఆర్గనైజర్ సెక్రెటరీ రాజమల్లు మరియు కాలనీ పెద్దలు మహిళలు కాలనీవాసులు మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలకు గుర్తింపు.. డాక్టరేట్ పట్టా అందుకున్న వై.వి సుబ్బారావు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : సామాజిక సేవలో ఎప్పుడూ ముందుండే వై.వి సుబ్బారావు ప్రతి ఒక్కరికీ మానవ దృక్పథంలో తనవంతు సాకారం చేస్తూనే ఉంటారు. సోమవారం సామాజిక సేవలో డాక్టరేట్ పొందిన వై.వి సుబ్బారావును నిజాంపేట విలేజ్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. బిఎస్ఎన్ఎల్ సీనియర్ ఇంజనీర్ గా విధులు నిర్వహించి పదవి విరమణ పొంది సామాజిక సేవ చేయాలనే దృక్పథంతో అటువైపు అడుగులు వేస్తూ ఎంతోమందికి సేవ చేస్తూ ముందుకు సాగారు దీనిలో భాగంగా వారు చేసిన సామాజిక సేవగాను డాక్టరేట్ రావడం పట్ల నిజాంపేట్ వాసులు హర్షం వ్యక్తం చేశారు. నేడు నిర్వహించిన అభినందన సభలో వైవి సుబ్బారావును శాలువాతో ఘనంగా సత్కరించారు. అసోసియేషన్ సభ్యులు వేదమూర్తి, వెంకటసుబ్బయ్య, నాగేశ్వరరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమందికి సేవలం దిస్తున్న వైవి సుబ్బారావును ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఇలానే మరిన్ని సామాజిక సేవలు కొనసాగించాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు కుటుంబ సభ్యులతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.







# నేడు పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

నిజాంపేట్ మేజర్ న్యూస్ : విద్యుత్ తీగలకు అడ్డుగా వస్తున్న చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమంలో భాగంగా నేడు పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలబెడుతుందని విద్యుత్ శాఖ అధికారులు తెలియజేశారు. 11 కెవి వోల్వో ఫీడర్ లో నేడు ఉదయం 11 గంటల నుండి 12:30 గంటల వరకు రేణుక ఎల్లమ్మ కాలనీ, 11 కెవి కోకా కోల ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 1:30 నుండి మూడు గంటల వరకు కోకాకోలా ఇండస్ట్రియల్ ఏరియా, 11కేవీ శ్రీహోమ్స్ ఫీడర్ నందు 3-30 గంటల నుండి 5-00 గంటల వరకు కెనడి స్కూల్ ఏరియా, శ్రీహోమ్స్ కాలనీ ప్రాంతం, 11కేవీ మావిల్లాస్ ఫీడర్ లో హెచ్ఎండిఏ ఫ్లైఓవర్ వర్క్ కోసం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 02-00 వరకు మారుతి షోరూమ్, అర్బన్ రైస్ ఏరియాస్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని బాచుపల్లి ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు.

# నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

● వ్యవసాయ శాఖ ఏడిఏ సుజాత

● 30 వరకు రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాన కార్యక్రమాలు ● ధన్నారంలో రైతులకు అవగాన కార్యక్రమంలో ఏడి సుజాత




కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 27): నకిలీ విత్తనాలపై రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ ఏడి సుజాత సూచించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 27 నుండి 30 తేది వరకు నకిలీ విత్తనాల పట్ల రైతులకు అవగాహన కల్పించడంలో భాగంగా సోమవారం మండంలోని కొత్తూర్, మీర్‌ఖాన్‌పేట్, నేదునూరు, ధన్నారం, చిప్పలపల్లి, గుమ్మడవెల్లి, రాచులూర్ గ్రామాలలో రైతులకు అవగాన కార్యక్రమాలు నిర్వహించారు. రైతులను ఉద్దేశించి ఏడి సుజాత మాట్లాడుతూ.... లైసెన్స్ ఉన్న ఆధీకృత దుకాణాలలోనే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. విత్తన ప్యాకెట్లు, బస్తాలపై లాట్ నంబర్, కంపెనీ పేరు ప్యాకింగ్ తేది, కంపెనీ లేబుల్ తదితర వివరాలు రైతులు పరిశిలించాలని వివరించారు. విత్తనాలు కొన్న సమయంలో సంబంధిత దుకాణాల నుండి రైతులు తప్పని సరిగా రశీదు పొందాలన్నారు. రశీదు పొంది భద్రపరుచుకుని పంటకోత వరకు ఉండాలని, పంట నష్టపోయినట్లయితే పరిహారం పొందవచ్చన్నారు. విత్తనాలు తక్కువ ధరకు వస్తున్నాయని ప్రైవేట్ వ్యక్తుల వద్ద కొనవద్దని, లూజ్ బస్తాలలో ఉండే విత్తనాలను కొనుగోలు చేయరాదన్నారు. దుకాణాలలో లేదా ప్రైవేట్‌గా విత్తనాలు అమ్మినట్లు గుర్తిస్తే వెంటనే వ్యవసాయ అధికారులు. పోలీసులకు సమాచారం అందించాలని ఏడి సుజాత సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వై. లావణ్య, ఏఈవోలు శ్రీహరి, లకుమల్ల రాజు, రాఘువేందర్ చారీ, సౌజన్య, అర్చన, రైతులు పాల్గొన్నారు.

# బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో భారీ మోసం



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 27): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో భారీ మోసం అనే కథనానికి బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ యంత్రాంగం కదిలింది. కార్పోరేషన్ పరిధిలోని యాదాద్రి కాలనీలోని సెమీ విల్లాగా నిర్మించిన నిర్మాణాల ప్రహారీగోడలను తొలగించారు. దీంతో యాదాద్రి కాలనీవాసులు సూర్య దినపత్రికకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. యాదాద్రి కాలనీలో ఇండిపెండెంట్ నివాసాలకు అనుమతులు తీసుకొని గేటెడ్ కమ్యూనిటీగా నిర్మాణాలు చేపట్టి బహిరంగ మార్కెట్ విలువల కంటే అధిక మొత్తంలో ఇళ్లను నిర్మిస్తున్న నిర్మాణదారుడి ఆకృత్యాలకు నేడు అడ్డుకట్ట పడిందని అన్నారు. కార్పోరేషన్ అధికారులు, బిల్డర్లు కుమ్మక్కై వినియోగదారులను మోసం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ విషయాన్ని వార్త పత్రికలలో ప్రచురితమైన తరువాత అధికారులు భయపడి సదరు నిర్మాణదారుడిపై చర్యలు తీసుకున్నారని వెల్లడించారు. ఇకపై వినియోగదారులు ఎక్కడైన కొనుగోలు చేయాలనుకుంటే జాగ్రత్తలు తీసుకొని నిర్మాణాలను కొనుగోలు చేయాలని వారు సూచించారు.

# చెరువు కాల్వను పూడ్చి...ప్లాట్లుగా మార్చారు..!

● దీని వెనుకాల మాజీల హస్తం..!

● రెవిన్యూ, ఇరిగేషన్,మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలి ● అక్రమ లేఔట్ చిత్రీకరణతో మున్సిపల్ కు లక్షల్లో గండి ● పాలకులను నిలదీస్తున్న రాంపల్లి ప్రజలు

● మౌనం పాటిస్తున్న మున్సిపల్ అధికారులు



కాలువ స్థలంలో ప్లాట్ హద్దు రాళ్లు ఏర్పాటు చేసిన వైనం

కీసర,మేజర్ న్యూస్ (మే,27):కాలువ పారుతున్న స్థలంలో అదును చూసి అట్టి కాలువను పూడ్చేసి గుట్టుచప్పుడు కాకుండా కబ్జా చేసే యత్నం నాగారం మున్సిపల్ రాంపల్లి లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే కొందరు మాజీ పాలకులు రియల్ ఎస్టేట్ వ్యాపారులతో చేతులు కలిపి రిజిస్ట్రేషన్ అధికారులను మచ్చిక చేసుకొని ఇష్టారీతిన దొడ్డి దారిన దస్తావేజులు తయారు చేసి ఇలాంటి కబ్జాలకు పాటుపడి కోట్ల రూపాయలకు పడగలెత్తుతున్నారని రాంపల్లి వాసులు అంటున్నారు.ఇట్టి అక్రమాలను మున్సిపల్,రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు పట్టించుకోక పోవడం తో యథేచ్ఛగా కొందరు అక్రమార్కులు కబ్జా లకు పాల్పడుతున్నారు.కోట్ల విలువ చేసే భూమి ని అమాయక ప్రజలకు అమ్మేందుకు అట్టి స్థలంలో భూమిని చదును చేసి రాళ్లను ప్లాట్ల హద్దు రాళ్లను సైతం పాతడం తో ప్రజలు అడ్డుకున్నారు. నాగారం మున్సిపాలిటీ,రాంపల్లి గ్రామంలోని పాత చెరువు సుమారు 120 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉంది.చెరువు కు రెండు కాల్వలు ఉండగా వర్షం నీరు భారీగా చేరినప్పుడు ఈ కాల్వల ద్వారా నీరు ప్రవహిస్తుంది.ఒక కాల్వ నుండి రాంపల్లి చర్లపల్లి రోడ్డు లో నీరు ప్రవహిస్తుండగా మరో కాలువ శ్రీ రామలింగేశ్వర కాలనీ,సూచిత్ర కాలనీ ల గుండా చెరువు కాల్వ నీరు ప్రవహిస్తూ సమీప రైతులు చేసుకుంటూ వ్యవసాయం చేసుకుంటారు.చెరువు కాల్వను పూడ్చి....ప్లాట్ లుగా మార్చారు...చెరువు కాల్వ దారి శ్రీ రామలింగేశ్వర కాలనీ సర్వే నంబర్ 380 కు , సూచిత్ర కాలనీ సర్వే నంబర్ 342 ,344 ,374 ,375 ,376 ,377 రెండింటికి అనుకుని ఉంది.ప్రస్తుతం చెరువు కాల్వ ను కొందరు వ్యక్తులు పూడ్చి ప్లాట్ లు గా మార్చారు. సూచిత్ర కాలనీ లేఔట్ చేసినప్పుడులేఔట్ లో 163 ప్లాట్ లు ఉన్నప్పటికీ , సూచిత్ర కాలనీ లేఔట్ ను కొందరు వ్యక్తులు మరో లేఔట్ సృటించిప్లాట్ నంబర్ లు 164 ,165 ,166 ,167 ,168 ,169 ,170 ,171 ,172,173 లు గా వ్రాసి కడిలను పాతరు. కోట్ల విలువ చేసే స్థలాన్ని అమాయక ప్రజలకు అమ్మేందుకు రియల్టర్లు సిద్ధమయ్యారు.ఇకనైనా సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి ఇలాంటి అక్రమమాలపై ఉక్కుపాదం మోపాలని నాగారం మున్సిపల్ రాంపల్లి ప్రజలు అధికారులను కోరుచున్నారు.



సుచిత్ర కాలనీ రి లేఔట్ ఇదే..



కాలువ స్థలంను పూడ్చి వేసిన దృశ్యం



కాలువ స్థలంకు ఆనుకుని ఉన్న బిటి రోడ్డు

# డాక్టరేట్ పట్టా పొందిన ఎస్.కే.ఆర్ ట్రస్ట్

● చైర్మన్ కొండల్ రెడ్డిని సన్మానించిన

● స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్, మేజర్‌న్యూస్ మే 27)ః వివిధ రంగాలతో పాటు సామాజిక సేవా రంగాల్లో విశిష్ట సేవలందించి డాక్టరేట్‌ను సొంతం చేసుకున్న ఎస్.కే.ఆర్ ట్రస్ట్ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సన్మానించారు. పేద విద్యార్థుల కోసం ఉచితంగా కోచింగ్, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు తోడ్పాటు, ఎవరైనా చనిపోతే వారి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం, చలివేంద్రాలు ఏర్పాటు, ఎంతోమంది నిరుపేదలకు ఉపాధి అవకాశాలు కల్పించడం సంతోషకరమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమంలో మున్ముందు మరెన్నో చేయాలని స్పీకర్‌గడ్డం ప్రసాద్ కుమార్ ఆకాంక్షించారు.

## విత్తనాల కొనుగోలులో

# తగు జాగ్రత్తలు తీసుకోవాలి




రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారి

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే27) ః
రైతులు విత్తనాల కొనుగోలులో తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి జి.తులసి అన్నారు. మండలంలోని దామరిగిద్ద, చన్‌వెల్లి గ్రామాల్లో విత్తనాల కొనుగోలుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ....లైసెన్స్ కలిగి ఉన్న డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, గ్రామాల్లో తక్కువ ధరకు విత్తనాలు అమ్మడానికి వచ్చిన వారి వద్ద విత్తనాలు కొనుగోలు చేయొద్దన్నారు. లేబుల్ లేని ప్యాకెట్లలో, లూస సంచుల్లో విత్తనాలు అమ్మిన వారి నుండి ఎట్టి పరిస్థితులను కొనుగోలు చేయకూడదని, అనుమతి లేని విత్తనాలు అమ్మిన వారి వివరాలు వ్యవసాయ అధికారులకు తెలపాలన్నారు. ఈసమావేశంలో రైతులు తదితరులు ఉన్నారు.

## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే

# ధాన్యాన్ని విక్రయించాలి

## వ్యవసాయ అధికారి రమేష్



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మే 27) :ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలోనే రైతులు విక్రయించాలని వ్యవసాయ అధికారి రమేష్ అన్నారు. సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాధికారి విచ్చేసి పరిశీలించారు. శామీర్‌పేట, అలియాబాద్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ అధికారి రమేష్, విస్తరణ అధికారి రవిలు సందర్శించి ధాన్యం తేమను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రమేష్ మాట్లాడుతూ... ప్రభుత్వం రైతుల కోసం ప్రత్యేకంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యం విక్రయించాలని తెలిపారు. దళారులకు ధాన్యం విక్రయిస్తే తరుగు తీస్తారని చెప్పారు. ధాన్యం ఏమిరా ఎండినవో తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రవి, నాయకులు కంటం కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, వెంకట్ రెడ్డి, రమేష్ యాదవ్, మధు, రైతులు తదితరులు పాల్గొన్నారు.